మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :296 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 27-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



## డిప్యూటీ సీఎం
## కేటీఆర్ Vs భట్టి విక్రమార్క

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగుతున్నాయి.. పలు అంశాలపై సుధీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళు ్ల దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.ధరణి వర్సెస్ భూ భారతి.. భట్టి కీలక వ్యాఖ్యలు.. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు.పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం



హైదరాబాద్, మార్చి 26: ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని నిర్ణయించామని.. కఠినమైన శిక్షల కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బెట్టింగ్ నేరస్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించినవారిని విచారించామని.. ప్రచారం చేసిన వారిని ప్రశ్నించడంతోనే సమస్య పరిష్కారం కాదన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో అడ్డుకట్ట వేయాలని నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## త్వరలో ఎకో టూరిజం పాలసీ



హైదరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): త్వరలో ఎకో టూరిజం పాలసీ తీసుకురాబోతున్నామని, మంత్రివర్గం ఆమోదం తర్వాత మార్గదర్శకాలు విడుదల చేస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. టెంపుల్ టూరిజం మార్గదర్శకాలు కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. ఉచిత బస్సులతో దేవాలయాల ఆదాయం పెరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.100 కోట్ల ఆదాయం వచ్చే దేవాలయాలను పాలక మండళ్ల పరిధిలోకి తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో కబ్జాకు గురైన 1146 ఎకరాల దేవాలయ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకున్నామన్నారు. నెహ్రూ జూ పార్కును వేరే ప్రాంతానికి తరలించే ఆలోచన ప్రస్తుతానికి లేదన్నారు. ప్రభుత్వ ఆదాయంలో పది శాతం పర్యాటక రంగం ద్వారా తేవడానికి వివిధ ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గత ప్రభుత్వం

2లో


## రైతులకు సరిపడా ఎరువులు ఇస్తున్నాం



న్యూఢిల్లీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా 2024-25 రబీ సీజన్‌లో రైతులకు లోటు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఎరువులను సరఫరా చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అన్ని రాష్ట్రాలకు ఎరువులను సరఫరా చేయగా, అవసరాలు తీరిపోను, ఇంకా రాష్ట్రా ల వద్ద మిగులు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి పంట కాలం మొదలయ్యే ముందుగా అన్ని రాష్ట్రాల రైతులకు అవసరమైన మొత్తంలో ఎరువులు ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కిషన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణకు 2024-25 రబీ సీజన్‌లో 9.80 లక్షల టన్నుల యూరియా అవసరం కాగా, కేంద్ర ప్రభుత్వం 12.02 లక్షల టన్నులను సరఫరా చేసిందని తెలిపారు. రైతులకు అమ్మగా రాష్ట్రం వద్ద ఇంకా 1.68 లక్షల టన్నుల యూరియా ఉందని చెప్పారు.

## వరంగల్ నడిబోడ్డున బాంబు పేలుడు!


వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో అకస్మాత్తుగా పేలిన డిటోనేటర్ స్థానికులందరూ ఉలిక్కిపడేలా చేసింది. బస్టాండ్ నిర్మాణంలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా పేల్చిన డిటోనేటర్ ఈ ప్రమాదానికి కారణమైంది. బండరాళ్లు ఎగిరిపడి ఆర్టీసీ బస్సుపై పడి అద్దాలు పగిలాయి. అయితే ప్రమాద సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపరిపీల్చుకున్నారు. కానీ, పేలుడుపై పోలీసులు విచారణ చేపట్టారు. వరంగల్ నగరం నడిబొడ్డున ఈ ప్రమాదం జరిగింది. మోడల్ బస్టాండ్ నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్లు, అధికారుల ఇష్టారాజ్యం ప్రమాదాలకు కారణంగా మారుతుంది. పిల్లర్ల నిర్మాణం కోసం గుంతలు తీస్తుండగా భూమిలో బండరాళ్లు అడ్డుపడ్డాయి. బండరాళ్లను తొలగించడం కోసం నిబంధనలకు విరుద్ధంగా డిటోనేటర్లు పెట్టి పేలుళ్లు జరిపారు. పేలుడు ధాటికి రాళ్ళు ఎగిరి చెల్లా చెదురుగా పడ్డాయి. ఓ బండరాయి పక్కనే ఉన్న బస్సుపై పడి అద్దాలు ధ్వంసం అయ్యాయి. అది భూపాలపల్లి డిపోకు చెందిన బస్సుగా తెలుస్తోంది. బస్సుపై హఠాత్తుగా బండరాళ్లు



## ఛత్తీస్‌గఢ్‌లోఎన్‌కౌంటర్ వరంగల్ వాసి సుధాకర్ మృతి

దండకారణ్యంలో మారోమారు తుపాకీ గర్జించింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ అంకేశ్వరపు సారయ్య ఉన్నారు. 55 ఏళ్ల వయసున్న సారయ్య స్వస్థలం తెలంగాణలోని వరంగల్ జిల్లా కాజీపేట మండలం తరలాపల్లి.

## త్వరలో ఫీజు నియంత్రణ కమిషన్



హైదరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఫీజు దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి త్వరలోనే ఫీజు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. పదేళ్లలో 7.5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు రావడం మానేశారని, ఈ పరిస్థితిని అధిగమించి.. బడి అంటే భవితలా పాఠశాలలకు కొత్త రూపం తీసుకుని వస్తామని వెల్లడించారు. మంగళవారం శాసనసభలో విద్యాశాఖ పద్దుపై చర్చ సందర్భంగా రాజనర్సింహ మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థను పట్టాలు ఎక్కించడానికి విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కమిషన్ సూచనలు పరిశీలించి విద్యా వ్యవస్థకు కొత్త రూపం తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. కొత్త

2లో

# వరంగల్ నడిబోడ్డున బాంబు పేలుడు!

పడడంతో అందులో ప్రయాణికులు అంతా భయభ్రాంతులకు గురయ్యారు. అయితే రాళు వచ్చి పడటంతో బస్సులో ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. ఈ ఘటన జరిగిన తర్వాత ఆలస్యంగా తేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. డిటోనేటర్లు ఎక్కడి నుండి వచ్చాయి? ఎవరు పేల్చారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# త్వరలో ఎకో టూరిజం పాలసీ

పదేళ్లలో పర్యాటక రంగాన్ని నిర్వీర్యం చేసిందని, రూ.2 వేల కోట్ల నిధులు కేటాయిస్తే.. కనీసం రూ.50 కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. క్రికెట్ అండర్-19 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో తెలంగాణకు చెందిన త్రిష, ధృతి ఉండగా, త్రిషకు రూ.కోటి ఇచ్చి సత్కరించారని, ధృతికి మాత్రం రూ.10 లక్షలే ఇవ్వడం ఏమిటని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. ధృతి కూడా పేద కుటుంబం నుంచే వచ్చిందన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి ధృతికి కూడా న్యాయం చేస్తామని సురేఖ తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి సత్వరం నిధులు మంజూరు చేయండి

## సీఎం ని కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు సమస్యల పరిష్కారానికి సత్వరం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీ లోని ఆయన ఛాంబర్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నూతన రోడ్ల నిర్మాణం, మురుగునీటి వ్యవస్థ, తాగునీటి నూతన పైప్ లైన్ ల నిర్మాణం, పార్కులు, స్మశాన వాటికల నిర్మాణం (మిగిలిన పనులకు) సుమారుగా 25-30 కోట్ల రూపాయల నిధులను సత్వరం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా కూకట్పల్లి మండలం పరిధిలోని హైదర్ నగర్ గ్రామం సర్వే నెంబర్ 145,163 లలో నిర్మాణ అనుమతులను నిలిపివేసి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దశాబ్దాల కాలంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా గానీ ప్రభుత్వపరమైన అన్ని అనుమతులను జారీ చేశారని, ఇటీవల కాలంలో అకస్మాత్తుగా నిర్మాణ అనుమతులను నిలిపివేశారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులపై, రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులపై నెపం వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం వివరించారు. అదేవిధంగా జేఎన్టీయూ వెనుక ఉన్న సాయి నగర్ కాలనీ వాసుల ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలని, 2014 కు ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు డబ్బులు చెల్లించేందుకు కాలనీ వాసులు సిద్ధంగా ఉన్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. అన్ని విషయాలను వివరంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వినతి పత్రాలను సంబంధిత అధికారులకు పంపిస్తానని త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.





# పేకమేడలా కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో ఆరుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీపతి శ్రీను అనే వ్యక్తి జీ ప్లస్-2 భవన నిర్మాణం కోసం పర్మిషన్ తీసుకని ఐదంస్తులు కడుతున్నారు. అక్రమ నిర్మాణాన్ని ఆపేయాలని మునిసిపల్ అధికారులు ఇచ్చిన నోటీసులను బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణం చేపట్టారు. దీంతో ఈ ఘోరం జరిగిందనే ఆరోపిస్తున్నారు స్థానికులు కుప్పకూలిన భవనం భద్రాచలం పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణంపై ఇటీవల సామాజిక కార్యకర్త అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదం పొంచివుందని అప్రమత్తం చేశారు. అయితే ప్రశ్నించిన సామాజిక కార్యకర్తతో సదరు ఇంటి యజమాని శ్రీపతి శ్రీను ఆయన కుటుంబం దురుసుగా ప్రవర్తించారు.

# త్వరలో ఫీజు నియంత్రణ కమిషన్

పాఠశాలలను ప్రారంభించడం కన్నా ప్రస్తుతమున్న వాటిలో వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. బాలికల వసతి గృహాల్లో ఐదారు వందల మందికి ఐదారు బాత్‌రూంలు ఉన్నాయని, ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి కార్పొరేట్ కంపెనీలను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. విశాలమైన తరగతి గదులు, ల్యాబ్‌లు, మంచి నీటి వసతి, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లను అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో ఉపాధి లక్ష్యంగా కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నామని, విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచడానికి అంతర్జాతీయ కంపెనీలు, విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు 160 క్రెడిట్స్ సాధించలేక మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, ఈ పరిస్థితిని అధిగమించడానికి 80 క్రెడిట్స్ సాధించినా వారికి ఉపాధి దొరికేలా ఒక సర్టిఫికెట్ ఇవ్వాలనే ప్రతిపాదనపై కసరత్తు జరుగుతోందని వివరించారు.

# ఛత్తీస్‌గఢ్‌లోఎన్‌కౌంటర్ వరంగల్ వాసి సుధాకర్ మృతి

సారయ్య అంగరక్షకులు పంద్రు ఆత్రా, మన్ను బర్సా కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. మరో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారనే ప్రచారం జరుగుతున్నా.. పోలీసులు నిర్ధారించలేదు. అయితే.. సారయ్య, పంద్రు, మన్ను మృతదేహాలు మాత్రమే లభ్యమైనట్లు తెలిపారు. రెండు జిల్లాలకు చెందిన సుమారు 500 మంది డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించిన సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని, ఘటనాస్థలి నుంచి ఇన్సాస్, 303 రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు దంతేవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్ వెల్లడించారు. సుధాకర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో 100 మంది నక్సల్స్ మృతిచెందినట్లు వివరించారు.సారయ్య పదో తరగతి వరకు చదివి.. కొంతకాలం వ్యవసాయ కూలీగా, బావులు తవ్వే కార్మికుడిగా పనిచేశారు. అంకేశ్వరపు ఎల్లమ్మ, వెంకటయ్య దంపతులకు సారయ్య పెద్ద కుమారుడు. ఆయనకు ఒక తమ్ముడు, ఒక చెల్లి ఉన్నారు. వరంగల్ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తి ప్రభుత్వ పాఠశాలలో 1982-83లో పదోతరగతి పూర్తిచేసిన సారయ్య ర్యాడికల్ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ఎసయూ)లో చురుకుగా పాల్గొనేవారు. గ్రా మంలో సారా వ్యతిరేక ఉద్యమం, కూలీల కోసం 'చేసిన పనికి తగిన కూలీ' వంటి అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేసేవారు. భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలు పాతి.. 'దున్నే వాడిదే భూమి' అని ఉద్యమించారని అతని బాల్య స్నేహితులు గుర్తుచేసుకుంటున్నారు. నక్సల్స్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణలతో పోలీసులు సారయ్యను 1985లో అరెస్టు చేశారు. 1986లో జైలు నుంచి విడుదలయ్యాక.. వ్యవసాయ కూ లీగా.. బావులు తవ్వే కార్మికుడిగా పనిచేవారు. 1991లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన సమాచారం కుటుంబ సభ్యులకు తెలియదు. సారయ్య తన సొంత గ్రామానికి తిరిగి రాలేదు. చనిపోయే వరకు కూడా ఆయన బ్రహ్మచారిగా ఉన్నారని.. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగి.. దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడిగా సేవలందించారని తెలుస్తోంది. సారయ్య మరణ వార్తతో తరాలపల్లిలో విషా దం నెలకొంది. సారయ్య తండ్రి నాలుగేళ్ల క్రితం, తల్లి మూడేళ్ల క్రితం కన్నుమూశారని గ్రామస్థులు చెప్పారు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతిని నిరసిస్తూ ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సోదరులు

ఘట్కేసర్ మార్చ్ 26 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని సామాజిక ఉద్యమకారుడు కొలకలూరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి సర్కిల్ వద్ద పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల అనుమానస్పద మృతుని నిరసిస్తూ నివాళులర్పించడం జరిగింది. నవీన్ కుమార్ మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మరణం యావత్తు క్రైస్తవ సమాజానికి తీరని లోటుని వాపోయారు, ఇకనుండి అయినా క్రైస్తవులందరూ డినామినేషన్స్ వేరైనాప్పటికీ అందరం కలిసి ఉండాలని గుర్తు చేశారు. ప్రవీణ్ కుమార్ పగడాల మరణ విషయంలో పోలీసు వారు ఎటువంటి ఒత్తుడులకు లోనవ్వకుండా పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని కోరడం జరిగింది అని అన్నారు. ఇటువంటి మరణాలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుని పైన ఉన్నదని గుర్తు చేశారు. క్రైస్తవుల జోలికొస్తే ఊరుకునేది లేదని తెలియజేశారు. భారత రాజ్యాంగానుసారంగా స్వేచ్ఛ సమానత్వం హక్కులు ఉన్నాయని గుర్తు చేశారు. మత కలహాలను సృష్టించకుండా ఎవరికి నచ్చిన దేవులను, దేవతలను పూజించుకోవచ్చు, అని భారత రాజ్యాంగంలోనీ స్వేచ్ఛ హక్కు తెలియజేస్తుందని, సమానత్వం హక్కులు ఉన్నాయని గుర్తు చేశారు.




న్యాయస్థానాలు క్రైస్తవ్యం మతం కాదని, కులం కాదని, చాలా స్పష్టంగా తెలియజేశాయి. త్వరలో కచ్చితంగా న్యాయం జరగని పక్షంలో క్రైస్తవ సమాజ పెద్దలు కార్యచరణ రూపొందిస్తారు. యు ఐ సి జేఏసీ బెజవాడ రవికుమార్. తెలంగాణ క్రిస్టియన్ లీడర్స్ రేవు బి స్మరన్ డబ్ల్యూ సిసి దర్శన్ దండు, రమేష్ నేషనల్ డైరెక్టర్ అండ్ అడ్వైజర్, శ్రీమతి డాక్టర్ సిరి దండు రమేష్, ఇతర నాయకులు, పాస్టర్లు డేనియల్ రాజు, నరేష్, ఇశ్రాయేలు, బ్రదర్ కిరణ్, బక్క ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటలో సీనియర్ నాయకులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు

# పటేల్ చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ పరిధిలోని చెరువుల అభివృద్ధి కొరకై ఎమ్మెల్యే హౌఆరెకపూడి గాంధీ సహకారంతో సిఎస్ఆర్ హౌనిధులతో హౌది లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు,సుందరికరణలో భాగంగా హౌస్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా చేపడుతున్న సుందరీకరణ, పునరుద్ధరణ పనులను,మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులతో కలసి హౌ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువు సుందరికరణ లో భాగంగా చెరువుల కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యూజీడీ హౌనిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్,



చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణము వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆనంద్ మల్లిగవాడ్, సభ్యులు రామ్,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

## తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 26:పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని మజీద్ ఏ నూర్ లో ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై మాట్లాడారు ముస్లింలు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రతి మైనారిటీ స్కూళ్లకు రెసిడెన్షియల్ భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లిం మైనార్టీలకు హస్తం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనార్టీలకు సముచిత స్థానం, గౌరవం కల్పించామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ముస్లింలు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తున్నారని తెలిపారు.రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం,డిప్యూటీ తాసిల్దార్ కండ్లమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు పెదపోయిన అజయ్ కుమార్, గంగరాజు, రాంబాబు,కొండరాజు, ప్రవీణ్ రెడ్డి,అశోక్, నాగరాజు, సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, ఉప్పుల శ్రీను, టైగర్ వెంకన్న, నరేష్, మజీద్ ఏ నూర్ అధ్యక్షులు ఉస్మాన్ మత గురువు మూలాల అబ్దుల్ ఆహాద్ మైనారిటీ నాయకులు అన్వర్ ,అమీర్, మీరా సాబ్, భాష, అల్లి సాబ్,ఎండి జాన్, ఎస్కే లాలు, మైనారిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు అఫ్జల్, మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్, మన్సూర్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో విలీనం చేసిన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలి

## వర్ధన్నపేటలో ధర్నా చేపట్టి నిరసన తెలిపిన ఆయా తండాల ప్రజలు

నమస్తే హైదరాబాద్ : :మున్సిపాలిటీలో విలీనం చేసిన తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని ఆయా తండాలకు చెందిన గిరిజన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై మున్సిపాలిటీలో విలీనం చేసిన తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టి నిరసన తెలిపారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 13 తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు అంటూ నినాదాలు చేశారు.మున్సిపాలిటీలో ఉండడం వల్ల ఇంటి,నల్ల పన్నుల భారం భారీగా పడుతుందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అసెంబ్లీలో సైతం ప్రస్తావించడం జరిగిందని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని విలీన తండాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించాలని కోరారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గిరిజనులకు నచ్చజెప్పి శాంతింపచేశారు. తండావాసులు చేపట్టిన ధర్నా రాస్తారోకో కారణంగా రహదారి పై వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



కాజీపేట మార్చ్ 26నమస్తే హైదరాబాద్

గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 46 డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తండ్రి మునిగాల దానియల్ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని బుధవారం


నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వస్కుల శ్రీను పరామర్శించి దానియల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులకు అర్థిక సహాయన్ని అందించారు, ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంద్ర సందీప్, రాంపూర్ నాయకులు, మునిగాల ప్రభాకర్,సంద్ర కుమార్,మునిగాల భిక్షపతి, సంద్ర సుగుణాకర్,ఏసోబు, సంద్ర క్రిష్ణ, చిరంజీవి, కోర్నెల్, మునిగాల సందీప్,ఐతె రవి, నమిండ్ల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రెస్ క్లబ్ లో లాంఛనంగా ఐజేయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం

## మండలాల వారిగా సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్

హనుమకొండ మార్చి 26 (నమస్తే హైదరాబాద్):

జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజ్జే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమే నని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజ్జే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజ్జే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్,పెండెం వేణు మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్దన్, వరప్రసాద్, ఎంఏ. నయీం, గన్ను సంతోష్, పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, ఖాదర్ పాషా, ఎం. రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్, బి. శ్రీహరి రాజు, కిరణ్ రెడ్డి, దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.






# ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన ఘాట్ కేసర్ పోలీసులు

ఘట్కేసర్ మార్చ్ 26 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ ఎఫ్ సి నగర్ లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం. ఈ ఫుట్ పెట్రోలింగ్లో 20 మంది పోలీసులు పాల్గొని ఎన్ ఎఫ్ సి నగర్ లోని ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి తనిఖీ చేయడం జరిగింది. పరశురాం మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై దృష్టి పెట్టడానికి ఈ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించామని, వాహనాల తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని బైకులను సీజ్ చేశామని, ప్రజలందరూ అన్నివేళలా హెల్మెట్ ధరించాలని, బండికి సంబంధించిన దస్తావేజులను, ఫోటో కాపీ రూపంలో గానీ, డిజిటల్ రూపంలో గానీ ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్ఐలు, కానిస్టేబుల్ లో పాల్గొన్నారు.

## పలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి


దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని బుధవారం చిన్నమడూర్ మాదాపురం గ్రామాలలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంపల్లి సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాంపల్లి సత్తయ్య చనిపోవడం చాలా బాధాకర విషయం అని తెలిపారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని అన్నారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోరెల్లి చిన్న ఉప్పలయ్య మరియు అనగాని సోమశేఖర్ గౌడ్ అలాగే గూడ ఉప్పలయ్య వారి చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు , ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సృజన్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.






# సాగు నీళ్ల కొరతతో ఎండుతున్న పంటలు

## సాగునీరు అందకఎండి పోతున్న వరి
## సాగు నీళ్లపై చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
## ఆర్థికంగా చితికిపోయి అప్పుల పాలవుతున్న రైతులు





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల వ్యాప్తంగా రైతుల కష్టం అగ్గి పాలవుతున్నది పంటలన్నీ ఎండిపోయి పశువులకు మేతగా మారుతున్నాయి. కాలువల్లో నీళ్లు లేక చెరువులు కుంటలు నోళ్లు తెరుచుకున్నాయి. బోరు బావులన్నీ బోరుమంటున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన లోడంగి వెంకన్న / సన్నాఫ్ పాండయ్య మూడు ఎకరాలు వరి నాటు పెట్టి నీళ్ల లేక పూర్తిగా ఎండిపోయింది. ఆ రైతు దిక్కులేని స్థితిలో ఉన్నాడు. ఆ రైతు బాధ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సాగునీటి సరఫరా లో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కలిగించడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీల్లో ఏ పథకం కూడా సవ్యంగా సాగడం లేదన్నారు . ఇంత జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఆర్థిక, వ్యవసాయ, విద్యుత్ శాఖల సమ న్యాయంతో పనిచేస్తే గ్రామాల్లో ఒక్క పంట కూడా ఎండిపోయేది కాదని , అలాగే రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు జరిగిన రైతుల మరణాలు ఉండేవి కాదన్నారు ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు ఉందని తెలిపారు ఎండిన పంటలకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# పెరుమాండ్ల రామకృష్ణకు సముచిత స్థానం కల్పించాలి

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పేదల డాక్టర్
## కే మ్యాక్స్ ద్వారా విద్య,వైద్యం,ఆర్థిక రంగాలలో తోడ్పాటు
## గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడిన రామకృష్ణ
## కే మ్యాక్స్ వైస్ చైర్మన్,డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



నమస్తే హైదరాబాద్ : సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ఉచితంగా,పేద వర్గాలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ పేదల డాక్టర్ గా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ కార్పొరేషన్ పదవిని కానీ ఎమ్మెల్సీగా కానీ నియమించి సముచిత స్థానాన్ని కల్పించాలని కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్)వైస్ చైర్మన్,దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కే మాక్స్ సహకార సంస్థ ద్వారా పేదలకు విద్య,వైద్యం,ఆర్థిక,ఉపాధి రంగాలలో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు.గడచిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి రామకృష్ణ కృషి చేశారని జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు,ప్రజాప్రతినిధులు ఆయనకు పదవి రావడానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కే మాక్స్ సభ్యులు మాదాసి రాజు, మాదాసి నవీన్,బిరు లక్ష్మణ్,జన్ను శ్రీకాంత్, పోలెపాక అనిల్,మాదాసి సిద్ధార్థ,మాదాసి కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు

## వర్దన్నపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మంథని ఆసుపత్రి వైద్య బృందం




నమస్తే హైదరాబాద్ : :ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తున్నారని మంథని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. బుధవారం కాయకల్ప కార్యక్రమంలో భాగంగా వర్దన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పెద్దపల్లి జిల్లా మంథని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ వారి బృందం సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను,ఆపరేషన్ థియేటర్,క్యాజువాలిటీ,ఓపి,ల్యాబ్,ఫార్మసి, ఆసుపత్రి ఆవరణతో పాటు అన్ని వార్డులను పరిశీలించారు.పరిశుభ్రత,రోగుల కొరకు తీసుకునే జాగ్రత్త చర్యలు,కల్పించే సౌకర్యాలు తెలుసుకొని సంతోషం వ్యక్తపరిచారు.ప్రత్యేకంగా ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత,ఆసుపత్రి లోని వార్డులలో పరిశుభ్రత పట్ల శానిటేషన్ సిబ్బంది,నర్సులను అభినందించారు.కాయకల్ప కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పరిశుభ్రత,రోగుల పట్ల తీసుకునే శ్రద్ధ,వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ఆ ఆసుపత్రి సిబ్బందికి, వైద్యులకు ప్రోత్సాహకరంగా మొదటి బహుమతి 25 లక్షలు, ద్వితీయ,తృతీయ బహుమతులు ఇచ్చే కార్యక్రమంగా చెప్పారు.ఈ రోజు సందర్శనార్థం విచ్చేసిన మంథని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ బృందం ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ భరత్,సిస్టర్ ఫ్లోరెన్స్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తీర్పులిచ్చే జడ్జిలే తప్పు చేస్తే..

సమాజంలో తప్పు చేసినవారికి న్యాయమూర్తులు శిక్ష విధిస్తారు. మరి ఆ న్యాయమూర్తే తప్పు చేస్తే? ఇప్పుడు ఇదే ప్రశ్న దేశవ్యాప్తంగా పలువురి మదిలో మెదులుతోంది. ఇందుక్కారణం దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టల వ్యవహారం. ఆయన ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదం దేశంలో కొత్త చిచ్చు రాజేసింది. అదిప్పుడు న్యాయవ్యవస్థ ప్రతిష్టకే మచ్చ తెచ్చిపెట్టింది. ఆ కరెన్సీ కట్టలు తనవి కాదంటూ జస్టిస్ వర్మ చెబుతున్నప్పటికీ.. అసలు నిజం ఏంటో తెలియాలంటే విచారణ జరిపించాల్సిందే అన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. న్యాయవ్యవస్థలో భాగమైన అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ సైతం వర్మ తీరుపై సందేహాలు లేవనెత్తుతూ విచారణకు డిమాండ్ చేస్తోంది. కానీ సుప్రీంకోర్టు కొలీజియం మాత్రం తమ సహచరుడిని కాపాడే ప్రయత్నం చేస్తోందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరి తప్పు చేసిన న్యాయమూర్తులకు శిక్ష ఉండదా? ఆ పదవి నుంచి తొలగించాలంటే ఏం చేయాల్సి ఉంటుంది? రాజ్యాంగం, చట్టాలు ఏం చెబుతున్నాయి

# ప్రజలు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



నమస్తే హైదరాబాద్ : :ప్రజలు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సూచించారు.బుధవారం వర్ధన్నపేట 1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి,సమయపాలన గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ,ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు,వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు.సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని ఆదేశించారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉ ండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారని,సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు.వైద్యాధికారులు,సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉ ద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు,బంక విరోచనాలు, అంటువ్యాధులు కొరకు ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో,ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని,గడువు దాటి పోయిన మందులు ఏమైనా ఉంటే వెంటనే వాటిని డిస్పోజ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవఖానా డాక్టర్ మౌనిక,డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎల్డి కంప్యూటర్ నాగరాజు,స్వర్ణకుమారి ఆరోగ్య పర్యవేక్షకురాలు,మంజుల ఆరోగ్య కార్యకర్త,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


# దేశవ్యాప్తంగా సహకార రంగ విస్తరణకు శాటిలైట్ క్యాంపస్ లు అవసరం

## త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లుపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలి

## తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు,మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలి

## వరంగల్ రైతులు,సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనిని పరిశీలిస్తున్నాం




నమస్తే హైదరాబాద్ : :సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని ఇందులో నైపుణ్యం కోసం విశ్వవిద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు పై బుధవారం ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ సూచించారు.లోక్‌సభలో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆశాకిరణాలతోపాటు అనిశ్చితిని కూడా తెస్తోందని,వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు.గుజరాత్‌లోని ఆనంద్‌లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ,పరిశోధనకు ఊతమిస్తుందని, అయితే వరంగల్ రైతులకు ఇది అందుబాటులో ఉంటుందా అని ఎంపీ ప్రశ్నించారు.ఇర్మాను విశ్వవిద్యాలయంగా మార్చడం సానుకూలమైనప్పటికీ,గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు,మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.సహకార ఉద్యోగుల సామర్థ్యం కోసం 5 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక,50% గ్రామీణ కార్మికులకు శిక్షణ,10 ప్రాంతీయ కేంద్రాల ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని కోరారు.వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పింది.ఈ బిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సమానత్వ దీపస్తంభంగా ఈ బిల్లు ఉపయోగపడాలి అని పేర్కొన్నారు.సహకార లభ్యత,సమ్మిళిత భావన,పారదర్శకత కోసం ఈ బిల్లును సమర్థవంతంగా రూపొందించాలని సభను కోరారు. గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ చూస్తోంది,తెలంగాణ ఎదురుచూస్తోంది అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.

# ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ

## వన్ టైమ్ సెటిల్‌మెంట్ మాఫీ చేస్తూ ఉత్తర్వులు

## వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో నగర ప్రజలకు ఊరట



నమస్తే హైదరాబాద్ : ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగర ప్రజలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కు కూడా ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేయాలంటూ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శాసనసభలో లేవనెత్తారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కు ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఇప్పటి వరకు ఈ వన్ టైం సెటిల్మెంట్ కేవలం గ్రేటర్ హైదరాబాద్ కు మాత్రమే అందుబాటులో ఉండేదని,రాష్ట్రంలోని ఇతర పట్టణ స్థానిక సంస్థలకు ఓటిఎస్ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చాయి. నాయిని అసెంబ్లీలో ప్రస్తావించిన తర్వాత అందరు శాసన సభ్యులు సమర్థించారు.ఈ అంశంపై సానుకూలంగా స్పందించి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు ఆస్తిపై 90 % శాతం బకాయి వడ్డీని మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం ఈ విషయాన్ని మరితగా సమీక్షించి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు ఓటిఎస్ సౌకర్యాన్ని ప్రభుత్వం విస్తరించాలని నిర్ణయించింది.దీని ప్రకారం ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసింది.జీవో లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ లోని వన్ టైం సెటిల్మెంట్ పథకం కింద అన్ని ఆస్తులకు సంబంధించి పన్ను చెల్లింపుదారుడు 2024%-%2025 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్థి పన్ను బకాయిల సూత్రప్రాయ మొత్తాన్ని,పేరుకుపోయిన బకాయిలపై 10% వడ్డీని ఒకేసారి చెల్లించినట్లయితే ఆస్తి పన్నుపై 90 శాతం పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి నాయకుల పరామర్శ

నమస్తే హైదరాబాద్ : :కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మండలంలోని కొగిల్వాయి గ్రామంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మేకల దేవరాజ్ తండ్రి మేకల ఉప్పలయ్య (70) బుధవారం ఉదయం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి నివాసానికి చేరుకొని పార్థివదేహాన్ని సందర్శించి,పూలమాలలువేసి,నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ మడికొండ శ్రీను, నాయకులు బొచ్చు భాస్కర్,మంద సురేష్, ఆకునూరి అవినాష్,తదితరులు ఉన్నారు.

# సోమేశ్వర్ రావు దశదిన కర్మకు హాజరైన టెస్కాబ్ చైర్మన్ మార్నేని



నమస్తే హైదరాబాద్ : మాజీ ఎంపీటీసీ సోమేశ్వర్ రావు దశదిన కర్మకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. ఐనవోలు మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట నాయకులు మునిగాల సమ్మయ్య,పూర్ణ చందర్ రావు,అడ్డగూడి సతీష్,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# మెట్రో స్టేషన్లలో వాహనాలు పార్క్ చేస్తున్నారా..? అయితే మీరూ బాధితులే

1)ు టూవీలర్ 2 గంటల వరకు 10 రూపాయల చార్జ్ చేస్తున్నారు. మరో గంట ఎక్కువైతే 5 రూపాయలు ఎక్కువ వసూలు చేస్తారు. 3-4 గంటలు పార్కింగ్ చేస్తే 20 రూపాయలు.. 4 నుంచి 12 గంటలు టూవీలర్ పార్క్ చేస్తే 25 రూపాయలు తీసుకుంటారు.
2)ు కారు పార్కింగ్ ఫీజు గంటకు 30 రూపాయలు%ౌ%. 3 గంటలకు 45.. నాలుగు గంటలకు 60 రూపాయలు.. 12 గంటలైతే ఏకంగా 75 రూపాయలు వసూలు చేస్తున్నారు.)
ు మంత్లీ ఆఫర్ పేరుతో డిస్కౌంట్‌లు ఇస్తున్నారు. కానీ వాహనానికి ఏమైనా మా బాధ్యత లేదని చేతులు దులుపుకుంటున్నారు. ఇదీ హైదరాబాద్ మెట్రో సంగతి%ౌ
%మియాపూర్ మెట్రో స్టేషన్ దగ్గర పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కనీసం షెడ్డు కూడా ఏర్పాటు చేయలేదు. కానీ చార్జీల రూపంలో భారీగా వసూళ్లకి ఎగబడుతున్నారు. ప్యాసింజర్ల వాహనాల రక్షణకు దిక్కులేదు. కానీ పార్కింగ్ ఫీజులను తెలిపే డిస్‌ప్లే బోర్డులు మాత్రం కలర్‌ఫుల్‌గా ఏర్పాటు చేశారు. రెండు మూడు మీటర్ల దూరానికో బోర్డ్.. అది కూడా లెఫ్ట్, రైట్ సైడ్‌లో అరెంజ్ చేశారు. వీటిపై ఉన్న శ్రద్ధలో కొంతైనా కనీస సౌకర్యాల విషయలో చూపిస్తే బాగుంటుందంటున్నారు వాహనదారులు.
ఛార్జీలు భరిస్తున్నాం.. కానీ ఎండకు తమ వాహనాలు ఎక్కడ తగలబడితే పోతాయోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మియాపూర్ టు అమీర్‌పేట్ వెళ్లాలంటే దాదాపు 40 రూపాయల ఛార్జ్ ఉంటుంది. కానీ పార్కింగ్ చార్జ్ అంతకన్నా ఎక్కువ చెల్లించాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే తక్కువ జీతాలతో నెట్టుకొస్తున్నాం. ఈ బాదుడు మోత ఏంటని గగ్గోలు పెడుతున్నారు.
పార్కింగ్ ఫీజుకి తోడు ఈ మధ్య కొత్తగా చెక్ ఇన్.. చెక్ ఔట్ సిస్టమ్ తీసుకొచ్చారు. ఇది కూడా బాదుడే బాదుడులో ఓ భాగం. వాహనం లోపలికి వెళ్లేప్పుడు చెక్ ఇన్ కావాలి.. బయటకు వెళ్లేప్పుడు చెక్ ఔట్ కావాలి.. ఒకవేళ చెక్ ఔట్ మర్చిపోతే అంతే సంగతులు. గంట గంటకు చార్జీ వసూలు చేస్తారు.
మొదట్లో ఫ్రీ పార్కింగ్ అన్నారు. ఆ తర్వాత చార్జీలు షురూ చేశారు. ఇప్పుడు అడిగినంత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలాగే కొనసాగితే వాహనదారులు మెట్రో ఎక్కే పరిస్థితి ఉంటుందా? కనీస వసతులు కల్పించకుండా ఛార్జీలేంటన్నది వాహనదారుల నుంచి వస్తున్న ప్రశ్న. హైదరాబాద్ మెట్రో ఇప్పటికైనా పార్కింగ్ చార్జీలు తగ్గిస్తుందా ? వాహనదారులు రిలీఫ్ అయ్యే చర్యలు చేపడుతుందా చూడాలి.

# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఈగ మల్లేశం



నమస్తే హైదరాబాద్ : దశదిన కర్మ కార్యక్రమంలో కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు. ఐనవోలు మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు ఇటీవలే మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పరామర్శించిన వారిలో గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటి మేయర్ కక్కె సారయ్య,సిలువేరు కుమారస్వామి,కరిమిల్ల సంపత్ రావు,భూషబోయిన సంపత్ యాదవ్, కరిమిల్ల వెంకటేశ్వర రావు,రాజిరెడ్డి,వెంకట్ రెడ్డి, రవి,సుధాకర్ రావు,ప్రభాకర్,నాగరాజు,నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధిలో వరంగల్ జిల్లా నెంబర్ వన్

## సెర్ప్-స్త్రీ నిధి సిబ్బంది పనితీరు అభినందనీయం

## డిఆర్డిఓ కౌసల్యాదేవిని ప్రశంసించిన మంత్రి సీతక్క, సీఈఓ దివ్య

నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి వరంగల్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుటకు అత్యంత ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యా దేవిని పిఆర్ అండ్ ఆర్డి మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క అభినందించారు. బుధవారం హైదరాబాద్ నిర్వహించిన స్త్రీ నిధి రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్యంగా పాల్గొని అత్యంత ప్రతిభను కనబరుచుటకు కృషి చేసిన జిల్లాల అధికారులకు, ప్రతినిధులకు ప్రతిభ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి రుణాల పంపిణీ,అప్పు తిరిగి చెల్లింపులలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచిన వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవిలతో పాటు సెర్ప్- స్త్రీ నిధి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ పేద మహిళలను ఆర్థిక సామాజిక రంగాలలో అభివృద్ధి పరుచుటకు సెర్ప్ గ్రామైక్య సంఘాల ప్రతినిధులు సిబ్బందితో సాధ్యమవుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని,అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు నిదర్శనమని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే మొట్ట మొదటిసారిగా ఇందిరా మహిళ శక్తి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి దేవత రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గృహలక్ష్మి మహాలక్ష్మి పథకాలను అమలు చేసి మహిళా పక్షపాతి ప్రభుత్వంగా గుర్తింపు పొందాలని అన్నారు. ఈ అవార్డుల ప్రధనోత్సవ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో దివ్య రంగరాజన్.స్త్రీ నిధి మేనేజింగ్ డైరెక్టర్,వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి లతోపాటు రాష్ట్రంలోని అధికారులు,వివిధ జిల్లాల మండల సమైక్య ప్రతినిధులు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం ఉంది

## భావితరాలకు ఆరోగ్యకరమైన,ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం సామాజిక బాధ్యత

## ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

## వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

నమస్తే హైదరాబాద్ : :పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.

బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. చైతన్య కళా సంస్థ వారు పర్యావరణ పరిరక్షణపై ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని ప్రేమించడం,కలిసి జీవించటం జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా,ప్రకృతిలోని అన్ని ప్రాణులను రక్షించుకోవటం మనందరి బాధ్యత అని, ప్రకృతి పరిరక్షణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, మున్సిపాలిటీ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎస్సై భూక్యా చందర్,గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య,మల్లిఖార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిలువేరు కుమారస్వామి,ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్,అల్ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్ సింహాద్రి, చైతన్య కళా సంస్థ సభ్యులు వల్లందాస్ లక్ష్మణ్, కరిమిల్ల సంపత్ రావు,భూషబోయిన సంపత్ యాదవ్,ప్రభాకర్ ,ప్రవీణ్,విక్రమ్,కుమారస్వామి, రాజు,కుమార్, శివ,కనకయ్య,రమేష్,చిట్టి,చందు, తదితరులు పాల్గొన్నారు.








# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ : జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమేనని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్లు,హెల్త్ కార్డులు,ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డుల జారి,ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణు మాధవరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు,బొల్లారపు సదయ్య,జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్,వరప్రసాద్ ఎంఏ. నయీం,గన్ను సంతోష్,పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు,అల్లె రామారావు,ఖాదర్ పాషా, ఎం.రాజేంద్ర ప్రసాద్,రాంమోహన్,బి.శ్రీహరి రాజు, కిరణ్ రెడ్డి,దామోదర్,ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి,తదితరులు పాల్గొన్నారు.

NH paper 27-03-25 (4).pmd 6 3/27/2025, 12:36 AM

# ఉపాధి కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణాను నిలిపి వేయడంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో యువతకు,చాలా కుటుంబాలకు ఉపాధిగా ఉన్న ఇసుక రవాణా ప్రభుత్వం నిలిపివేయడం వల్ల చాలా కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని వారికి ప్రభుత్వం తగిన విధంగా సహాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తూ ఇసుక ట్రాక్టర్లను నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తూ ఉండడం వల్ల ఇదే ప్రధాన ఉపాధిగా భావించి చాలామంది ఆ తరువాత ట్రాక్టర్లను ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసి తమ ఉపాధిని కొనసాగిస్తూ ఉండేవారు,ఇప్పుడు ఇసుక రవాణా ఆపివేయడం వల్ల వారు ఉపాధి కోల్పోయి వారితో పాటు వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడడం ఫైనాన్స్ లు కట్టలేక వారాంతపు చిట్టీలు కట్టలేక గిరి గిరి వాళ్ళ దగ్గర తీసుకున్న డబ్బులు ఇవ్వలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఆ కుటుంబాలకు ఏర్పడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి ఆర్థిక పరిస్థితులు బాగోలేక కుటుంబాన్ని నడపలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కోల్పోయిన ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపాధి కల్పించే విధంగా ఆలోచన చేయాలని రాజీవ్ యువశక్తి పథకం కింద వీరందరికీ రుణాలు మంజూరు చేసి వారి పరిస్థితికి తగ్గట్టు వ్యాపారం లేదా వేరే పని చేసుకునేటట్టు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు.ఇదే విషయాన్ని ఆ గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు పట్టించుకొని స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై మంత్రులపై ఒత్తిడి తీసుకువచ్చి డ్రైవర్లకు ఓనర్లకు న్యాయం జరిగే విధంగా పని చేయాలని వారిని డిమాండ్ చేశారు. లేదంటే వారి తరపున భారతీయ జనతా పార్టీ ముందుండి ప్రభుత్వంపై పోరాడి వారికి కావలసిన ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ఎల్లవేళలా పని చేసి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇప్పటికే ఎన్నోసార్లు ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు జిల్లాకు చెందిన మంత్రులను ఎమ్మెల్యేలను కలిసి వారి బాధలను చెప్పుకున్న వారి పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వాన్ని ఆ విధంగా ఒప్పించే ప్రయత్నం చేయడం లేదని డ్రైవర్లు,ఉపాధి కోల్పోయిన కార్మికులు నిరాశలో ఉన్నారని వారికి సరియైన హామీ ప్రభుత్వం నుంచి రాకుంటే భారతీయ జనతా పార్టీ వారికి అండగా ఉంటుందని మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# బాధిత కుటుంబానికి మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శ



నమస్తే హైదరాబాద్ : :బాధిత కుటుంబాన్ని వరంగల్ నగర మాజీ మేయర్,కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శించారు.ఐనవోలు మండలంలోని పంథిని గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు బోయినపల్లి సోమేశ్వర్ రావు ఇటీవల మరణించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు దంపతులు మృతుడి నివాసానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.పదవరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సోమేశ్వర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మడూరి మల్లేశం,కాంగ్రెస్ నాయకులు ఎల్ల కుమార్,చిర్ర శ్రీనివాస్,పూర్ణ చందర్ రావు,స్వామి,మహేందర్, శ్రీధర్,ఎం చిన్ని,రమేష్,రాజు, కంకర శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతన్నే దేశానికి వెన్నుముక

## రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

## వరి ధాన్యం సన్నాలకు 500 బోనస్

## రైతుభరోసా సంవత్సరానికి ఎకరానికి 12,000

## రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సేంద్రియ పద్ధతులను వాడాలి

## కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం రైతన్నల నేస్తం

## వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

నమస్తే హైదరాబాద్ : :అన్నం పెట్టే రైతన్నే దేశానికి వెన్నుముక అని,రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.బుధవారం రంగశాయిపేటలో వ్యవసాయ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాలతో రైతు మేళాకు హాజరై మాట్లాడారు.రైతులు వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సేంద్రియ పద్ధతులను వాడుకోవాలని సూచించారు.రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడిపరిశ్రమ,పశు సంరక్షణ పండ్ల తోటల పెంపకం,ఉద్యానవన సాగు తోటల పెంపకం, ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చే విధంగా లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారుల సలహాలు సూచనలు, ఇక్కడ ఉన్న రైతులు పాటించి సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారని అన్నారు.రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా వరంగల్ జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళా నిర్వహించడం సంతోషంగా ఉందని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సుమారు 50 సంఘాలు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తదనంతరం చిరు ధాన్యాల స్టాల్స్ సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,వివిధ శాఖల అధికారులు,వర్ధన్నపేట వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.







# బీసీ రిజర్వేషన్ అమలు కోసం

# ఏప్రిల్ 2న హలో బీసీ..చలో ఢిల్లీ

## బీసీలకు విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం ఇవ్వాల్సిందే

## హలో బీసీ..చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



నమస్తే హైదరాబాద్ : :బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది...ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హలో బీసీ..చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన హన్మకొండలోని నక్కల గుట్టలో గల హరిత హోటల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా,ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని,ఇక ఢిల్లీలో పోరాటం చేయబోతున్నామన్నారు.చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఢిల్లీని బీసీల దండు ముట్టడించబోతుందని తెలిపారు.ఏప్రిల్ 2వ తేదిలోగా కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లు కేంద్రం ఆమోదిస్తే విజయోత్సవ సభ పెడతామన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తే కేంద్రంలోనే అగ్గి రాజేస్తామని హెచ్చరించారు.బీసీ నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేరన్నారు.బీసీలను అణగదొక్కాలని చూస్తే వదిలిపెట్టబోమన్నారు.బీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు కూడా కారాదని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.బీసీలకు అన్యాయం చేస్తే వెంటాడుతాం..మేలు చేస్తే గుండెల్లో దాచుకుంటామన్నారు.మా పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు.హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహిళలు,విద్యార్థులు,యువకులు,బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం,దాడి మల్లయ్య యాదవ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్,అరేగంటి నాగరాజు, పెరుమాండ్ల అనిల్,మారపెల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్,పంజాల మధు,తదితరులు పాల్గొన్నారు.

NH paper 27-03-25 (4).pmd 7 3/27/2025, 12:36 AM

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర

**నమస్తే హైదరాబాద్ :** :మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర భరోసా ఇచ్చారు. రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కంచనపెల్లి పిఎసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజిగొల్లూరి ఐలయ్యలు ఇటివల మృతి చెందగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర మృతుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధైర్య పడొవద్దని వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# కార్యకర్తలను వేధిస్తే సహించేది లేదు

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర

**నమస్తే హైదరాబాద్ :** :మూడు దఫాలుగా కాంగ్రెస్ జెండా మోసిన కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను ఎలాంటి అవమానాలు జరిగిన ఇబ్బందులకు గురిచేసిన ఊరుకునే ప్రసక్తేలేదని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో అన్ని మండలాల కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం అయ్యారు. కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సమస్యలతో పార్టీ మారి వచ్చిన వారు గ్రామాలలో అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ కార్యకర్త కూడా అధైర్య పడొద్దని మనోధైర్యాన్ని కల్పించారు. ఏ స్థాయి నాయకులైన సీనియర్ కాంగ్రెస్ నాయకులను వేధిస్తే సరైన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. పార్టీ మారి వచ్చిన నాయకులతో ఇప్పటివరకు తనకు ఫోన్లో సంప్రదించిన కార్యకర్త కూడా సంతోషంగా లేరని అన్నారు. పోలీస్ అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన ఇబ్బందులకు గురి చేసినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉండి కూడా కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులకు గురి చేసే ఏ స్థాయి నాయకులైన వారు కూడా ఇబ్బందులు పడే రోజులు వస్తాయని హెచ్చరించారు.





# కళ్ళు తిరిగి పడిపోయిన పదవ తరగతి పరీక్షవ్రాస్తున్న విద్యార్థిని

## వికోట మండలంలోని బాయ్స్ హై స్కూల్ లో ఘటన
## పరీక్ష కేంద్రంలో అందుబాటులో లేని వైద్య అధికారులు

**నమస్తే హైదరాబాద్ :** :పదవ తరగతి పరీక్ష వ్రాస్తున్న విద్యార్థిని కళ్ళు తిరిగి పడిపోయిన సంఘటన వికోట మండలంలోని బాయ్స్ హై స్కూల్ లో చోటు చేసుకుంది. వికోట మండలంలో బాయ్స్ హై స్కూల్ లో రెండు పరీక్ష కేంద్రాలలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. బుధవారం ఫిజికల్ సైన్స్ పరీక్ష రాస్తుండగా బాయ్స్ బి సెంటర్ లో ఒక విద్యార్థి కళ్ళు తిరిగి కిందకు పడిపోయిన వైద్య అధికారులు అందుబాటులో లేకపోవడం గమనార్హం. 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో ప్రతి సెంటర్ లో వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సర్కులర్ జారీ చేసినా వైద్యాధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని, పరీక్ష కేంద్రాలలో అందుబాటులో లేకపోవడం పై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అందుబాటులో లేని వైద్యాధికారులు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. అదేవిదంగా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# 'నిలోఫర్ కేఫ్ విజయ గాథ స్ఫూర్తి దాయకం'.



హైదరాబాద్‌లోని టెక్నాలజీ హబ్‌లో కొత్తగా తెరుచుకున్న భారతదేశంలో అతిపెద్ద టీ కేఫ్ అయిన కేఫ్ నిలోఫర్ ప్రారంభ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేఫ్ వ్యవస్థాపకుడు బాబు రావు మాట్లాడుతూ,.. సిద్ధు రెడ్డి కేవలం వ్యాపారవేత్త మాత్రమే కాదు, సమాజాన్ని మారుస్తున్న వ్యక్తి. విద్య, ఉపాధి, సామాజిక సేవలో ఆయన చేసిన కృషి నాకు ఎంతో ప్రేరణ ఇచ్చింది. అతని సేవా గుణానికి గౌరవం తెలియజేయడమే నా ఉద్దేశ్యం' అని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ఆహ్వానం తనకు గర్వకారణమని సిద్ధు రెడ్డి అన్నారు. 'నిలోఫర్ కేఫ్ విజయగాథ నిజంగా ప్రేరణదాయకం. చిన్న స్థాయి నుంచి ఒక బ్రాండ్‌గా ఎదిగిన బాబు రావు గారి ప్రయాణం అద్భుతం. సమాజానికి కొంత చేస్తున్న నా కృషిని గుర్తించి నన్ను ఆహ్వానించడం, గౌరవించడం నాకు మరింత బాధ్యతను ఇస్తుంది' అని ఆయన అన్నారు. సమాజ సేవలో ముందుండే సిద్ధు రెడ్డి సిద్ధు రెడ్డి కండకట్ల విద్య, సామాజిక సేవ, ఉపాధి కల్పనలో ప్రత్యేక దృష్టి సారిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2014లో శంషాబాద్ సమీపంలోని సిద్ధాంతి బస్తీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల దుస్థితి చూసిన తర్వాత, విద్యారంగంలో మార్పు తేవాలని నిర్ణయించుకున్నారు. ఆ పాఠశాలను పునరుద్ధరించి, ఇంగ్లీష్ మీడియం విద్యను అందుబాటులోకి తెచ్చారు. అంతేకాదు, పాలమాకుల గ్రామంలో 'కస్తూర్బా గాంధీ పాఠశాల' అనే ప్రత్యేక బాలికల పాఠశాల స్థాపించారు. ప్రస్తుతం దేవాలయ శైలిలో ఓ ప్రత్యేక పాఠశాల నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, "విద్యా సంస్థలు కేవలం చదువుకునే ప్రదేశాలు మాత్రమే కాకుండా, పిల్లలకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించే పవిత్రమైన స్థలాలుగా ఉండాలి" అని తెలిపారు. కేవలం విద్యే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో సిద్ధు రెడ్డి పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగ మేళాలను నిర్వహించడం, దుబాయ్‌లో ప్రత్యేకంగా భారతీయ యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం, ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాలకు ఆటో రిక్షాలు అందజేయడం, వైకల్యం కలిగిన వారికి మొబిలిటీ స్కూటర్లు అందించడం వంటి పలు కార్యక్రమాల్లో సిద్ధు రెడ్డి నడుం బిగించారు.

వృద్ధులకు ఇంటివాతావరణం %–% యువతకు ఉపాధి అవకాశాలుసిద్ధు రెడ్డి నిజామాబాద్‌లో ఒక వృద్ధాశ్రమాన్ని నిర్మిస్తున్నారు, దాదాపు 40 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వృద్ధులు సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలన్నదే తన ఆశయమని తెలిపారు. 'మన పెద్దవారు సమాజానికి చేసిన సేవను మరచిపోకూడదు. వారి చివరి రోజులు ప్రశాంతంగా గడపాలన్నదే నా లక్ష్యం" అని అన్నారు. అంతేకాదు, నూతన ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి సిద్ధు రెడ్డి పాటుపడుతున్నారు. హైదరాబాద్‌లో పలు జాబ్ మేళాలు నిర్వహించి వేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా యువతకు ఉపాధి కల్పించేందుకు దుబాయ్‌లో ప్రత్యేకంగా ఉద్యోగ మేళా నిర్వహించారు.

# మోహన్‌లాల్ పూజలపై ముస్లిం సంస్థల ఆగ్రహం

%ఇద్దరు దక్షిణాది సూపర్‌స్టార్లే. చాలామంది వాళ్లిద్దరు ఇండస్ట్రీలో ప్రత్యర్థులని పొరపడుతారు.. కాని ఇద్దరు ఆప్తమిత్రులు%ౌ% మమ్ముటి, మోహన్‌లాల్ ఫ్రెండ్‌షిప్ విషయంలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న మమ్ముట్టి తొందరగా కోలుకోవాలని శబరిమల అయ్యప్ప ఆలయంలో మోహన్‌లాల్ పూజలు చేయడంపై వివాదం రాజుకుంది. శబరిమలలో మోహన్‌లాల్ పూజలు చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆయనపై ముస్లిం సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మమ్ముటి ముస్లిం.. ఆయన అసలు పేరు మహ్మద్ కుట్టి.. అలాంటప్పుడు ఆయన వేగంగా కోలుకోవాలని అల్లానే ప్రార్థించాలి .. కాని అయ్యప్పస్వామిని ఎలా మోహన్‌లాల్ వేడుకుంటారని కొన్ని ముస్లిం సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. శబరిమలలో మోహన్‌లాల్ ఆయన కోసం ప్రత్యేక పూజలు చేయడాన్ని తప్పుపడుతున్నాయి. వాస్తవానికి చాలామంది అభిమానులు మోహన్‌లాల్ తీరును ప్రశంసించారు. కాని కొంతమంది ఇస్లామిక్ పద్ధతులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనపై విమర్శలు చేస్తున్న వాళ్ల తీరుపై మండిపడ్డారు మోహన్‌లాల్. మమ్ముట్టి తనకు ఆప్తమిత్రుడని, అలాంటప్పుడు ఆయన ఆరోగ్యం కోసం పూజలు చేస్తే ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు. మమ్ముట్టి అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు..

మమ్ముట్టి ఆరోగ్యంపై గత కొంతకాలంగా సంచలన వార్తలు వెలుగు లోకి వస్తున్నాయి. మమ్ముట్టి క్యాన్సర్‌తో బాధపడుతున్నారని పుకార్లు షికార్లు చేశాయి. అయితే ఈ వార్తలు అవాస్తవమని వివరణ ఇచ్చారు మమ్ముట్టి.. ప్రస్తుతం తాను రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నట్టు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..